సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జెండగే హనుమంతు కొండిబా

కొత్త కలెక్టర్ హనుమంతు కొండిబా

● బాధ్యతల స్వీకరణ

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 13 : జిల్లా కలెక్టర్‌గా జెండగే హనుమంతు కొండిబా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న ఆయనకు అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు, అడిషనల్ డీసీపీ రవికుమార్, ఏసీపీలు వెంకట్‌రెడ్డి, శివరామిరెడ్డి, జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కలెక్టర్‌గా పనిచేసిన వినయ్‌కృష్ణారెడ్డిని ఎన్నికల కమిషన్ బదిలీ చేయగా.. అతని స్థానంలో 2016 బ్యాచ్‌కు చెందిన హనుమంతు కొండింబా వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వచ్చారు.

ఎన్నికల నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

భువనగిరి కలెక్టరేట్ : ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ జెండగే హనుమంతు కొండిబా నోడల్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎన్నికల నోడల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలను పాటిస్తూ బాధ్యతగా విధులను నిర్వర్తించాలని సూచించారు. సి-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, సువిధ ద్వారా వచ్చే అనుమతులను మొదట వచ్చిన వారికి మొదట పద్ధతిలో మంజూరు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు జి.వీరారెడ్డి, ఏ.భాస్కర్‌రావు, అడిషనల్ డీసీపీ రవికుమార్, ఏసీపీలు వెంకట్‌రెడ్డి, శివరామిరెడ్డి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

● అదనపు కలెక్టర్ వీరారెడ్డి

గుండాల, అక్టోబర్ 13 : ఎన్నికల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్నికల విధుల్లో భాగంగా గుండాల తాసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. తాసీల్దార్ కార్యాలయంలో సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, గోడ రాతలు లేకుండా చూడాలన్నారు. ఆలేరు నియోజకవర్గంలో గుండాల మండలంలో పురుషులతో పోలిస్తే మహిళల ఓట్ల శాతం తక్కువగా ఉన్నందున మహిళల ఓటు నమోదు జరిగేలా చూడాలని, అక్టోబర్ 31 వరకు నూతన ఓటుకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. గ్రామాల్లోని దివ్యాంగులు, వయోవృద్ధులు ఇంటి వద్ద నుంచే ఓటు వేసే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిన నేపథ్యంలో ముందస్తుగా బీఎల్‌వోల ద్వారా దరఖాస్తు చేసుకునేలా అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, వృద్ధుల ఓటర్ల ఇంటి వద్దకు రెండు దఫాలుగా మొబైల్ వాహనంలో బ్యాలెట్ బాక్సు రానున్నట్లు తెలిపారు. అధికారులు ఎన్నికల కోసం ముందుస్తు ప్రణాళికలతో వెళ్లాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తాసీల్దార్ జల కుమారి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ జనార్దన్‌రెడ్డి, నాయబ్ తాసీల్దార్ దాచ శ్రీనివాస్, ఆర్ఐ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

గుండాల తాసీల్దార్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

మిషన్ ఇంద్ర ధనుస్సుపై పర్యవేక్షణ

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 13 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ ఇంద్ర ధనుస్సులో భాగంగా మండలంలోని కోరటికల్, పల్లెపహాడ్ గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్రాలను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి బృందం సభ్యురాలు చైతన్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భిణులు, పిల్లలకు అందిస్తున్న చికిత్స గూర్చి వివరాలను సేకరించడంతో పాటు రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ మర్యా, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

కొరటికల్‌లో వివరాలను తెలుసుకుంటున్న డబ్ల్యూహెచ్ఓ బృందం సభ్యురాలు చైతన్య

మహేంద్ర యువసేన పాముకుంట గ్రామ కమిటీ ఎన్నిక

రాజాపేట, అక్టోబర్ 13 : మండలంలోని పాముకుంటలో శుక్రవారం మహేంద్రయువ సేన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రఘుపతి మోజేశ్, ఉపాధ్యక్షుడిగా మాచర్ల శ్రీకాంత్, సెక్రటరీ జనరల్‌గా గొడుగు కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా రంగ శేఖర్, కోశాధికారిగా రంగ మహేశ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మహేంద్ర యువసేన మండలాధ్యక్షుడు బిల్లకుదురు రాజు, బీఆర్ఎస్ మండల నాయకులు చింత కనకయ్య, సిరిపంగ మహేశ్ పాల్గొన్నారు.

11 మంది బైండోవర్..

యాదగిరిగుట్ట, అక్టోబర్ 13 : ఎన్నికల నేపథ్యం, దసరా పండుగ సందర్భంగా మండలంలోని సైదాపురం గ్రామానికి చెందిన 11 మందిని శుక్రవారం తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ రమేశ్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరు గొడవలు పెట్టుకోవద్దని, శాంతిభద్రతలకు భంగం కలిగించొద్దని కౌన్సిలింగ్ ఇచ్చినట్లు వెల్లడించారు. ఎన్నికల నియామవళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

నియామకపత్రాన్ని అందిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

బీఆర్ఎస్ పోతిరెడ్డిపల్లి గ్రామ కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 13 : మండలంలోని పోతిరెడ్డిపల్లిలో బీఆర్ఎస్ శుక్రవారం పార్టీ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగుల యాదగిరి యాదవ్, సెక్రటరీగా మక్తాల నర్సయ్యగౌడ్, ఉపాధ్యక్షుడిగా కోల రమేశ్‌గౌడ్, కడమంచి బీరయ్య, కార్యదర్శిగా కోల గణేశ్, కోశాధికారిగా మక్తాల స్వామిగౌడ్, సహాయ కార్యదర్శులుగా స్కైలాబ్‌రెడ్డి, గోపాల్, ప్రచార కార్యదర్శులుగా అన్నెబోయిన కుమార్, ఇంద్రాల భగవంతు, కార్యవర్గ సభ్యులుగా ముత్యం, సంపత్‌రెడ్డి, రాజు, నగేశ్, శ్రీశైలం, జహంగీర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి బీసు చందర్‌గౌడ్ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గనగాని మాధవి, వార్డు సభ్యులు ఇంద్రాల రాజయ్య, నాయకులు వెంకట్‌రెడ్డి, జనార్ధన్, మల్లారెడ్డి, యాదమల్లు, రమేశ్, వెంకన్న, మల్లేశ్, నర్సయ్య, యాదగిరి పాల్గొన్నారు.

ట్రస్మా నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా రాంమోహన్

రామగిరి, అక్టోబర్ 13: ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా ముక్కముల రాంమోహన్ ఎన్నికయ్యారు. ఈ సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని చినవెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా, మండల కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం ప్రధాన కార్యదర్శిగా గాదె రవీందర్‌రెడ్డి, కోశాధికారిగా నక్కమోని రాములును ఎన్నుకున్నారు. అలాగే నల్లగొండ మండల కమిటీ అధ్యక్షుడిగా పోలోజు నాగేందర్, ప్రధాన కార్యదర్శిగా జానారెడ్డి, కోశాధికారిగా ఎండీ. పయాజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామన్నారు. అనంతరం కొత్త కమిటీలను సంఘం రాష్ట్ర నాయకులు కొలనుపాక రవికుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాల వ్యవహర్తలు పల్లె వినయ్‌కుమార్, నన్నూరి రాంరెడ్డి, వంగాల నిరంజన్‌రెడ్డి, అలుగుబెల్లి శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌జీ కళాశాలలో అవగాహన కల్పిస్తున్న ఐఏంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఏసీహెచ్ పుల్లారావు

కంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి

నీలగిరి, అక్టోబర్ 13: కంటిలో వచ్చే సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని లేకపోతే కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉంటుందని ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కంటి వైద్య నిపుణులు డా.ఏసీహెచ్ పుల్లారావు అన్నారు. ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎన్‌జీ కళాశాలలో వాకర్లకు, అనూస్ కంటి ఆసుపత్రిలో రోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి జబ్బులు వచ్చినప్పుడు వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని లేకపోతే శాశ్వతంగా కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డా.అనితారాణి, కౌన్సిలర్ బండారు ప్రసాద్, బాలోజీ , వాకర్స్ సీహెచ్ వెంకన్న, మల్యాల మల్లయ్య, మట్టయ్య ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, అక్టోబర్ 13 : రోడ్డు వెడల్పు పనుల నిమిత్తం పలు ప్రాంతాల్లో ఉదమయం 6 నుంచి 1 గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఓల్డ్ చౌరస్తా, జమ్మలగూడ, ఖాజాబౌలీ, గిరకలబాయి, స్టార్ ఫంక్షన్‌హాల్ ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయనున్న పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901
NT-317970-All

వర్కర్స్ కావలెను
నల్లగొండలోని మా కార్ డెకర్స్ షోరూంలో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. వర్క్ నేర్పించి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర||7075851073.
NLG-323431

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310350-All

SSC మెమో పోయినది
పొడుగు శోభారాణి D/o.వీరసామి, R/o.శ్రీరంగపురం, కోదాడ, తేది:05/10/2023 నాడు నా యొక్క SSC మెమో జిరాక్స్ సెంటర్‌కి వెళ్తుండగా పోయినది. Roll No.0428978, దొరికినవారు సంప్ర||9951326070.
NLG-

WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూరి: 9182777638